ANDHRA JYOTHI
21-11-2015



# విభజించి చేస్తే విజయం సులువు

**వేల** కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలను రన్ చేస్తున్న బిజినెస్ లీడర్స్ కావచ్చు. ఇంట్లో రోజు వారి పనులు చేస్తున్న గృహిణి కావచ్చు. చేసేదెవరైనా, పని ఏదైనా పూర్తి కావాలంటే టైమ్ మేనేజ్‌మెంట్, టాస్క్‌ను సబ్ టాస్క్‌లుగా విభజించి పూర్తి చేయడం చాలా అవసరం. అప్పుడే సక్సెస్‌ఫుల్‌గా వర్క్ పూర్తవుతుంది. ఒక ప్రాజెక్టును సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేయాలంటే ఈ కింది అంశాలు దృష్టిలో పెట్టుకోవాలి.

కొందరు అట్టహాసంగా ఒక పనిమొదలుపెడతారు. మధ్యలోనే వదిలేస్తారు. మరి కొంత మంది త్వరగా పూర్తి చేయాలనే ఆతృతతో మొదలుపెడతారు. చివరకు మధ్యలో ఏం చేయాలో తోచక మిన్నకుండిపోతారు. ఇలాంటి వారు చాలా మంది ఎదురుపడుతుంటారు. ఒక పని పూర్తి చేయాలంటే ప్లానింగ్ ఉండాలి. ముఖ్యంగా టైమ్ మేనేజ్‌మెంట్ ఉండాలి. పనిని సబ్ టాస్క్‌లుగా విభజించుకోవాలి. ఒక్కోసబ్ టాస్క్ ఎంత సమయంలోగా పూర్తి చేయాలో నిర్ణయించుకోవాలి. ఇలా స్టెప్ బై స్టెప్ చేసుకుంటూ వెళ్లినపుడు విజయం వరిస్తుంది.



- ఒక పని మొదలుపెట్టినపుడు పూర్తయితేనే సంతృప్తి ఉంటుంది. పని చేస్తూనే ఉన్నా కంప్లీట్ అయిన ఫీలింగ్ లేకపోతే విజయాన్ని చేరుకోలేరు. ఒక పని పూర్తయిన ఫీలింగ్ కావాలంటే సబ్ టాస్క్‌లుండాలి. ప్రతీ సబ్ టాస్క్‌ను పూర్తి చేయడానికి ప్లాన్ చేసుకోవాలి. దాన్ని పూర్తి చేయడానికి అవసరమైన టైమ్ కేటాయించాలి. ఒక టాస్క్ పూర్తిచేయగానే వర్క్ పూర్తయిన సాటిస్‌ఫాక్షన్ కలుగుతుంది.
- ప్రాజెక్టు చేతుల్లోకి రాగానే మొదలు పెట్టాలని చూడకూడదు. ప్రాజెక్ట్ వెంటనే మొదలు పెట్టకపోవడం వల్ల టైమ్ వేస్ట్ అవుతుందని భావిస్తుంటారు. కానీ అది తప్పు. ప్రాజెక్ట్ చేతుల్లోకి వచ్చాక కూడా కొన్ని రోజులు సైలెంట్‌గా ఉండాలి. స్టెప్ బై స్టెప్ పరిశీలించాలి. అయితే ఓవరాల్‌గా స్పీడ్ మెయింటేన్ చేయాలి.
- సబ్‌టాస్క్‌ల్లో ఏది ముందు ఉండాలి? ఏది వెనక ఉండాలి? అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. సబ్‌టాస్క్‌ల్లోనూ పెద్దవి, చిన్నవి ఉంటాయి. అలాంటప్పుడు పెద్ద సబ్ టాస్క్‌లను సబ్-సబ్ టాస్క్‌లుగా విడగొట్టాలి. ఒక్కో సబ్‌టాస్క్‌కు నెంబర్స్ ఇచ్చుకోవాలి. ప్రతి సబ్ టాస్క్‌కు ప్లాన్ ఉండాలి. ఆ ప్లాన్ ప్రకారం పూర్తి చేయాలి.
- ప్రతి సబ్ టాస్క్‌కు మెయిన్ టాస్క్‌తో సంబంధం ఉండేలా చూసుకోవాలి. అలాగే సబ్ టాస్క్‌కు, సబ్ టాస్క్‌కు మధ్య సంబంధం ఉండేలా చూసుకోవాలి. సంబంధంలేని టాస్క్‌లు చేపట్టడం వల్ల ప్రయోజనం ఉండదు. అంతేకాకుండా ప్రతి సబ్ టాస్క్‌ను పూర్తి చేయడానికి డెడ్‌లైన్ పెట్టుకోవాలి. అంటే టైమ్‌లైన్ ఉండాలి. వారం రోజుల్లోనా, పదిరోజుల్లోనా? అనే విషయంపై క్లారిటీ ఉండాలి. అప్పుడే సబ్ టాస్క్‌లు త్వరగా పూర్తి చేయడం సాధ్యమవుతుంది.
- సబ్ టాస్క్‌లన్నింటిని మీరే పూర్తి చేయాలని నిబంధన ఏమీ లేదు. ఇతరులు కూడా వాటిని పూర్తి చేయగలరన్న నమ్మకం ఉన్నప్పుడు వారికి అప్పగించాలి. దీనివల్ల భారం తగ్గుతుంది.
- పనిని ఇలా సబ్ టాస్క్‌లుగా విభజించి పూర్తి చేయడం వల్ల మైండ్, బాడీని పాజిటివ్ డైరెక్షన్‌లో దృష్టి నిలపడం సాధ్యమవుతుంది. డైవర్షన్స్ ఉండవు. వృథా ఉండదు. ఇది అంతిమంగా సక్సెస్‌కు దారితీస్తుంది.



**రేవతి తురగా**
ఇన్‌స్పిరేషనల్ స్పీకర్